# 4

# సీయోనులో వేసిన రాయియందు విశ్వాసముంచుట (1 పేతురు 2:1-10)

స్వ-వినాశకారి, మరియు సమూల వ్యక్తివాదం ప్రజలను ఒకరినుండి ఒకరిని తరచుగా వేరుచేస్తుంది. సంబంధించియుండుటను (belonging) గురించిన విలువలను చాలామంది తక్కువగా మెచ్చుకొంటారు. మేము ఎవరికీ లెక్క ఒప్ప చెప్పవలసిన అవసరత లేదు, మాకు అవసరము లేనంతవరకు, మేము ఒంటరిగా ఉన్నంతవరకు లేదా భయపడునంతవరకు అలానే జీవించ యిష్టపడుతాము.

పేతురు తన మొదటి పత్రికలో సంబోధించిన క్రైస్తవులను ప్రోత్సహించిన జీవిత విధానమునుండి మరియు తమకు లోకములో స్థానమును కల్పించిన దానినుండి వేరుపరచింది. వారికి పరస్పర జవాబుదారీతనం, పరస్పర సహకారం, సహవాసం మరియు సంబంధించియుండుటను గూర్చిన సందేశం కావాలి. అవి 2:1-10లో కేంద్రీకృతమై ఉన్నాయి. వారేమై ఉంటున్నారో వారికి తెలుసు, అయితే వారు యిప్పుడు ఏమైయున్నారు? గతముతో ఉన్న తమ సంబంధాలను వారు తెంచుకొని, యిప్పుడు వారు క్రీస్తును ధరించుకొనియున్నారు. "మీరు ఎదుగు నిమిత్తము ఆత్మ సంబంధమైన పాలు కావలసిన క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారు. మీరు పరిశుద్ధమైన దేవాలయముగా కట్ట బడుటకు మూల రాయియగు యేసు క్రీస్తు పై సజీవమైన రాళ్లుగానున్నారు. మీరు ప్రత్యేకించి దేవుని దృష్టికి అనుకూలముగా ఏర్పరచబడినవారు." సంబంధించియుండుట మరియు ఐక్యతను కలిగియుండుట అనేవి ఈ వచనములలోని కేంద్ర భావములు.

### క్రొత్తగా జన్మించిన శిశువులకు నిర్మలమైన పాలు (2:1-3)

పేతురు పత్రిక చదువు వారిలో కొంతమంది పది లేక పదునైదు సంవత్సములనుండి క్రైస్తవులై ఉన్నారు. వారిలో ఎక్కువమంది విశ్వాసపు విషయములో పసిపిల్లలుగానున్నారు. పాత జీవితాలను నూతన జీవితాలనుండి వేరు చేసిన స్పష్టమైన సరిహద్దు రేఖను వారికి తిరిగి జ్ఞాపకము చేయవలసిన అవసరముంది. క్రీస్తు మంచితనముతో తమ జీవితాలు నింపబడుటకు ముందుగా వారి ప్రాపంచిక భారములను మొదట ఖాళీచేసుకొనవలసిన అవసరం ఉంది.

#### పాత దానిని ప్రక్కన పెట్టుడి

పాత జీవితమును ప్రక్కన పెట్టాలని వారిని పేతురు బలవంతపెట్టాడు. ఆయన యిలా అన్నాడు, "సమస్తమైన దుష్టత్వమును ... మాని" (2:1). "మాని" అను పదమును ("ప్రక్కకు పెట్టు," KJV; "మిమ్మును మీరే దూరం చేసుకొని," NIV) పౌలు కూడ యిదే విధముగా, ఎఫెసీయులకు 4:22లో పాత జీవిత విధానమును "వదలుకొని," మరియు 4:24లో "నూతన స్వభావమును ధరించుకొనండి" అని క్రైస్తవులను బతిమాలుకొన్నాడు. కొలొస్సయులకు 3:8-11లో కూడ అదే విధముగా ప్రయోగించాడు. అదే పదప్రయోగముతో, అంధకార

క్రియలను “విసర్జించి …” (ప్రక్కన పెట్టి) అని పౌలు వేడుకొన్నాడు (రోమీయులకు 13:12). ఒకడు తన జీవితంలోనికి క్రీస్తును ఉంచుకొనుటకు ముందుగా, తక్కిన వాటినన్నిటిని వదలుకొనవలెననునది స్పష్టమగుచున్నది.

దుష్టత్వము, కపటము, వేషదారణ, అసూయ, దూషణ యివన్నియు పాత జీవితమును ఉదహరించు దుర్గుణములని పేతురు అన్నాడు, వాటిని చంపివేసుకొనవలెను.

పేతురు మాటలలోని, అధిక భాగం, క్రైస్తవులు పరిత్యజింపవలసిన సర్వసామాన్యమైన గుణలక్షణాలను చెప్పుచున్నాడు, గాని నిర్దిష్టమైన అలవాట్లను సూచించడము లేదు. “దుష్టత్వమని” తర్జుమా చేయబడినది, చెడు మనసునకు సామాన్యముగా వాడిన పదము. తరువాత పదం “కపటము” అని NASB, మరియు KJVలో తర్జుమా చేయగా NIVలో “మోసము” అని ఉంది. క్రొత్త నిబంధనలో మినహాయించి యితర గ్రీకు రచనలలో జాలరులు వాడే “ఎఱ,” లేక మోసగించు వస్తువును సూచిస్తాయి. “కపటము” అనునది ఒకరిని దారి తప్పించుట, సామాన్యముగా అతనికి అపాయము కలుగునట్టు నడిపించుటను సూచిస్తుంది. “వేషదారణయను” మూడవ పదమునకు కొంత వివరణ కావాలి. ఇది ఒకరిని అక్రమమైన మార్గములో లేదా రహస్యమైన మార్గములో ముందుంచుటకు చేసే గుణలక్షణమును లేదా ఒకడు ఏమై ఉండలేదో ఉన్నట్టు నటించు ప్రవర్తనను సూచిస్తుంది.

పేతురు ఉపయోగించిన నాలుగవ పదము “అసూయ.” అసూయ అనేది సూక్ష్మమైన కీడు. అది ఈర్శ్యలాంటిది కాదు. కాని వాటి రెంటికి మధ్య దగ్గర సంబంధం ఉంది. అసూయ అనునది ఎవరికైనా వారు ఆశించినది మొత్తం జరిగి దీవించబడినప్పుడు, అసంతృప్తితో మరియు ద్వేషముతో వారిపై కలిగే సహించలేని భావం. అసూయ అనునది మనమందరము గమనించదగిన ఒక అసహ్యమైన చెడ్డ గుణము.

“దూషణ” అనే చివరి పదము (“చెడ్డ మాటలను పలుకుట,” KJV) కేవలం ఈ వాక్య భాగములో మరియు 2 కొరింథీయులకు 12:20లోను కనిపిస్తుంది. ఒకని పేరు ప్రతిష్టలకు లేక వ్యక్తిత్వానికి అపకీర్తి కలుగజేయుట. మాట్లాడినది నిజమైనా లేదా అబద్ధమైనా అది కొద్ది వ్యత్యాసాన్ని కలిగిస్తుంది. ఎప్పుడైతే ఒకడు మరొకరి కీర్తిని పాడుచేస్తాడో అప్పుడు వారు దూషణయను పాపమును చేసినవాడగును.

ఈ పదములలో సర్వసమాన్యముగా కనిపిస్తున్నది ఏమిటి? సామరస్యాన్ని, మంచితనమును నశింపజేయగల దుర్గుణముల పేర్లను ప్రస్తావించాయి. యిట్టివి “నిష్కపటమైన సహోదర ప్రేమకు” పూర్తిగా వ్యతిరేకమైనవి (1:22). ప్రభువు సంఘం, స్వాభావికంగా, ప్రేమతో బంధింపబడిన ప్రజలు (యోహాను 13:35). ఈ దుష్ట గుణములు వారిని ముక్కలుగా చీల్చును. యిట్టివి సర్వసామాన్యముగా లోకంలో జరిగేటటువంటివి మరియు గమనించదగినవి, కానీ క్రైస్తవులు వాటిని ప్రక్కన పెట్టాలి; ఈ పత్రిక యొక్క తొలి చదువరులు ఏకత్వం మరియు సాంఘీ భావం కలిగియుండాలంటె వారు యిట్టి దుష్ట గుణములను అభ్యసించరాదు. వారు ప్రాచీన జీవిత విధానమును విడిచినవారై, అక్కర మరియు ఐక్యతను అనుగ్రహించు ప్రజల సహకారం మరియు బలం కావలసినవారైయున్నారు.

## నిర్మలమైన పాలకొరకు ఆపేక్షించుడి

1వ అధ్యాయములో పేతురు తన పత్రిక చదువరులను మరలా “జన్మించిన వారని”

రెండుసార్లు సూచించాడు (3, 23 వచనాలు). ఆత్మీయంగా మాట్లాడితే వారు యింకా పసిపిల్లలు, వారు తమ ప్రాచీన జీవిత విధానాన్ని ప్రక్కన పెట్టవలసినవారై, పసిపిల్లలవలె "వాక్యమను నిర్మలమైన పాలును" ఆపేక్షించాలి (2:2). తర్జుమాలోని వ్యత్యాసాలు ("చిత్తశుద్ధిగల వాక్యమను పాలు," KJV; "నిర్మలమైన ఆత్మ సంబంధమైన పాలు," NIV). భాషాంతరము చేయుటకు కష్టమైన గ్రీకు పదమును తెలుపుతుంది. KJV తర్జుమా "లాజికన్" (*logikon*) అనే గ్రీకు పదమును "వాక్యము యొక్క" అని అనువదించిరి. అయితే NIV "ఆత్మీయ" అని అనువదించింది. అదృష్టవశాత్తు, ముఖ్యమైన ముగింపునకు వచ్చుటకు తర్జుమాల ప్రశ్నలకు జవాబు ఇవ్వవలసిన అవసరం లేదు. ఆత్మీయత అనునది దేవుని వాక్యములో బయల్పాటుకు సంబంధించినది. వాక్యమనునది ఆత్మీయ బలమునకు మూలము.

దేవుని ప్రజలు, ఎంత తరచుగా, ఆహారము కొరకు, నీటి కొరకు ఆశ కలిగియున్నారు అనునది దేవుని మార్గాల కొరకు, వాక్యము కొరకు, దేవుని ఎంతగా అపేక్షించుచున్నారు అనే దానికి సంకేతంగా ఉపయోగించుటయే. ధన్య వచనాలలో ఒకటిని యిలా చదువుతావు, "నీతి కొరకు ఆకలి దప్పులు గలవారు ధన్యులు, వారు తృప్తిపరచబడుదురు" (మత్తయి 5:6). కీర్తనకారుడు యిలా వ్రాసాడు, "దేవా, నా దేవుడవు నీవే; వేకువనే నిన్ను వెదుకుదును; నా ప్రాణము నీకొరకు తృష్ణగొనియున్నది; నా శరీరము నిన్ను చూడవలెనని, నీళ్లు లేక యెండి యున్న దేశమందు కృశించుచున్నది" (63:1). పిల్లవాడు ఎదుగుటకై పాలకొరకు తృష్ణగొనుటను పేతురు చక్కగా చిత్రీకరించాడు. "వాక్యమను నిర్మలమైన పాలను ఆపేక్షించుడి," పేతురు సూచించాడు, "మీమటుకు మీరు **ప్రభువు** కుటుంబములో బలవంతులును కదలనివారనై యుందురు. క్రీస్తు తన ప్రజలకు సిద్ధపరచిన ఐశ్వర్యమును ఎరుగుటకు మీరు ఎదుగుదురు."

### మనుష్యులచే విసర్జింపబడిన రాయి, దేవునిచే ఏర్పరచబడినది (2:4-8)

"మనుష్యులచే విసర్జించబడినను, దేవుని దృష్టికి ఏర్పరచబడినదియు అమూల్యమును సజీవమునైన రాయియగు" ప్రభువుతో సహజముగా కలిగియున్న బాంధవ్యమును బట్టి సంబంధించియుండడమును (చేర దీయుటను) అనుభవిస్తారు. సంఘం యొక్క స్వభావమును క్రైస్తవులు అర్థం చేసుకొనుటకు క్రొత్త నిబంధన గ్రంథం మనస్సుకు హత్తుకునే అనేక చిత్రాలను ఉపయోగిస్తుంది. సంఘమనునది శరీరము, అందులోని వేరువేరు భాగాలు శరీరం యొక్క సంపూర్ణమైన శ్రేయస్సు కొరకు కలిసికట్టుగా పని చేస్తుంటాయి (1 కొరింథీయులకు 12); సంఘం ఒక రాజ్యం, అందలోని ప్రతి పౌరుడు అందరి క్షేమంకొరకు పనిచేయు రాజ్యమది; మరియు ఒక కట్టడంలోని వేరువేరు భాగాలను ఆ భవనాన్నంతటిని నిలబెట్టు కట్టడంలాంటిది సంఘము. ఈ అలంకారములలో యిక్కడ చెప్పినవి సర్వసాధారణముగా ఉన్నాయి: దేవుని ప్రజలు ఒకరిమీద ఒకరు ఆధారపడియున్నారని అవి నొక్కి చెప్పుచున్నాయి ("మనము ఒకరికొకరము అవయవములై యున్నాము గనుక," ఎఫెసీయులకు 4:25), మరియు క్రీస్తులో వారికి ఉన్న సంబంధాన్ని బట్టి క్రైస్తవులు ఒకరియెడల ఒకరి సంబంధబాంధవ్యమును కలిగియున్నారని ఆ అలంకారములు స్పష్టీకరిస్తున్నాయి.

#### సజీవమైన రాళ్ళు

పేతురు సంఘమును దేవునిచే కట్టబడిన గొప్ప యిల్లు అని తలంచాడు (2:4). క్రీస్తే

దానికి మూలపురాయి, దాని సౌందర్యము, రూపు రేఖలకొరకు కాదుకానీ, ఈ గొప్ప రాయిపై సమస్తము ఆధారపడియుంది. పౌలు కూడా క్రీస్తును గూర్చి, ముఖ్యమైన మూలపురాయి యని వ్రాశాడు, "ప్రతి కట్టడము ఆయనలో చక్కగా అమర్చబడి, ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధిపొందుచున్నది" (ఎఫెసీయులకు 2:21).

సంఘమనునది క్రీస్తునందు ఒకటిగా చేర్చబడిన ఆత్మీయమైన యిల్లు, అంతేకాక సంఘము ఆత్మీయ బలులను అర్పించు యాజకత్వము. "బలి" అను మాటకు ఒకడు తనను తాను ఉపేక్షించుకొనుట అని అర్థం. "నేను నా యింటికి రంగు వేయటానికి నా రెండు వారాల సెలవుదినములను బలిచేసాను" అని చెప్పవచ్చును. 2:5లో తనను తాను త్యాగము చేసుకొనుటకు అర్థం లేదు. యిట్టిది ఉచితముగా చెల్లించు బలిని సూచించుచున్నది - సంతోషకరమైన మరియు దేవునికి మహిమను, ఘనతను తెచ్చు బలులను, మోషే ధర్మశాస్త్రము క్రింద కేవలం యాజకులు మాత్రమే బలులు చెల్లించుటకు అర్హత కలిగియున్నారు. ప్రతి క్రైస్తవుడు ఒక యాజకుడు, కట్టడము తనకు తానే ఒక పరిశుద్ధమైన యాజకత్వమైయుంది. ఈ యాజకులు చెల్లించు బలి వారి జీవిత సర్వస్వమైయుంది - క్రీస్తు స్వారూప్యములో మరల జన్మించిన జీవితాలు.

**సీయోనులో రాయి**

క్రైస్తవులు దేవుని ప్రజలతో గత కాలములోనుండి పంచుకొనిన సంబంధం యొక్క కొనసాగింపును పేతురు పత్రిక చదువరులకు తిరిగి జ్ఞాపకం చేసాడు. ప్రవక్తయైన యెషయా సియోనులో ఒక పునాది రాతిని వేయుటను గూర్చి మాట్లాడాడు. అది పరిశోధించబడిన రాయి; అమూల్యమైన తరాయి (యెషయా 28:16), అవిధేయులగు ఆయన పిల్లలు తగిలి తొట్రిల్లిన దేవుని బండ (యెషయా 8:14). యూదులు క్రీస్తును తిరస్కరించిన విషయమును గూర్చి పౌలు చర్చించాడు మరియు రోమీయులకు 9:33లో పేతురు 2:6-8లో చేసిన విధంగా ఆ రెండు వచనాలను కలిపాడు. అపొస్తలులు క్రీస్తును రెండు విధాలుగా, అనగా అటు సీయోనులో స్థాపించబడిన మూల రాయిగాను, యిటు అవిధేయులైన పిల్లలు తగిలి తొట్రిల్లు బండగాను గుర్తించారు.

దీనిలో ముఖ్యమైన సత్యమేదనగా: దేవుడు నిషేధించబడిన రాయి అయిన క్రీస్తును తన కట్టడం యొక్క పునాది (తలరాయి)గా చేసియున్నాడు. కీర్తన 118:22 ఈ ఆలోచనను కలిగిస్తుంది. క్రీస్తు ఈ వచనాన్ని మత్తయి 21:42నందు ఎత్తి చూపెను (పోల్చు లూకా 20:17), మరియు యెరూషలేములో సభ ముందు నిలుచున్నప్పుడు పేతురు కూడ ఈ విషయాన్ని గుర్తు చేసాడు (అపొస్తలుల కార్యములు 4:11).

ఇదంతయు కలిసి క్రైస్తవులకు తాము ఎవరో తెలియజేస్తుంది. ఆయన అన్ని కాలాలలో నమ్మకమైన దేవుని ప్రజలతో ఉన్నాడు. ఆయన అబ్రహాము కుమారుడు, యెషయా స్నేహితుడు, కీర్తనకారుణి విద్యార్థి. ఆయన వారసత్వము విలువైనది మరియ ఘనమైనది. "యూదత్వము" (అంటే దేవునిచే ఏర్పరచబడిన) భౌతికమైన పుట్టుకవలన కలిగింది కాదు, అయితే ఆత్మసంబంధమైన వారసత్వముతో ఐక్యపరచబడుటలో ఉంది. పౌలు దీనిని రోమీయులకు 2:28, 29లో బాగా చెప్పాడు: "బాహ్యమునకు యూదుడైనవాడు, యూదుడు కాదు; శరీరమందు బాహ్యమైన సున్నతి సున్నతికాదు. అయితే అంతరంగమందు యూదుడైనవాడే యూదుడు.

మరియు సున్నతి హృదయ సంబంధమైనదై ఆత్మయందు జరుగునదే గాని అక్షరమువలన కలుగునది కాదు. అట్టివానికి మెప్పు మనుష్యులవలన కలుగదు దేవునివలనే కలుగును." ప్రాచీన జీవిత విధానాలనుండి మరియు వారిని నిర్వచించిన వారి ఆచారాలనుండి తమ్మును ప్రత్యేక పరచుకున్న క్రైస్తవులకు పేతురు యిలా చెప్పుచున్నాడు, "మీరు యిప్పుడు ఒక నూతన ప్రజకు చెందినవారు. మీరు ఒక క్రొత్త ఆచారమును, ఆత్మీయ వారసత్వము తెలుసుకొందురు, దానిని ప్రశంచించుదురు."

క్రైస్తవులకు, క్రీస్తు ముఖ్యమైన మూల రాయి. సత్యమునకు పునాది, జీవితమునకు మరియు రక్షణకు మార్గం. అదే రాయి, అవిధేయులు తగిలి తొట్రిల్లు బండ. కొందరు అవిధేయులగుటను బట్టి మనం ఆశ్చర్యపడము కానీ 2:8 చివరి భాగము కొన్ని ప్రశ్నలను లేవనెత్తింది. అవిధేయులగువారిని గూర్చి చెప్పిన మాటల్లో పేతురు యొక్క అర్థం ఏమిటి? "దానికి వారు నియమింపబడిరి"? KJV సమాన అర్థాన్నే వ్యక్తపరుస్తుంది ("దానికి వారు నియమింపబడ్డారు"), మరియు NIV యొక్క తర్జుమా ("దానికే వారు నియమించుకొన్నారు") దానికి కొద్ది సహాయాన్ని అందిస్తుంది. "అవిధేయులకు వారి క్రియలలో ఎంపిక చేసుకొనుటకు," అనగా వారికి కావలిసింది చేయుటకు అవకాశం లేదు అని అర్థమిచ్చుటకు మనము ఈ పదాలను ఉపయోగించవచ్చును. ఎందుకనగా, వారు స్వభావికంగానే అలా ఉన్నారు కాబట్టి, మరియు వారు క్రీస్తు సందేశమును తృణీకరించారు గనుక వారు శాశ్వతముగా దానికే స్థిరపరచబడ్డారు. ఇంకొక వైపు, వారికివ్వబడిన లోకము యొక్క అవిధేయతాస్థితి మరియు మానవాళిని వర్ణించు వారి తిరుగుబాటుతనమును బట్టి కొందరు క్రీస్తును తిరస్కరించులాగున బంధింపబడిరి. మానవాళికి తమ విధేయత పై బాధ్యత ఉన్నట్టయితే (ఎందుకు పేతురు ఈ పత్రిక వ్రాసియుండేవాడు?) మనం ఖచ్చితంగా వెనుకటి వివరణను పరిగణించాలి.

### రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును (2:9, 10)

"మీరు ఏర్పరచబడిన వంశము రాజులైన యాజక సమూహమును, మరియు పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు" అని పేతురు చెప్పెను (2:9). ప్రతి వాక్య భాగమును, తన ప్రజలను దేవుడు నడిపించుట, పోషించుట, మరియు మలచుటను గూర్చిన చరిత్రను ప్రతిధ్వనిస్తుంది. శతాబ్ద కాలపు ఆచారాలకు, వాగ్దానాలకు క్రైస్తవులు వారసులు.

### ఏర్పరచబడిన వంశము

ప్రపంచము యొక్క సమస్త ప్రాచీన జనాంగమునందుండు దేవుడు ఇశ్రాయేలును తన నామము ధరించుటకై ఎన్నిక చేసుకొనెను. "మీవంటి వారు ఎవరైనయున్నారా?" అని మోషే విషయాన్ని అడిగాడు (ద్వితీయోపదేశకాండము 4:32-34). ఇశ్రాయేలీయులు వారి దీవెనలను అంతగా అర్థం చేసుకొన్నవారు కారు. విశ్వము యొక్క ఏకైక దేవుడు మిక్కిలి అల్పమైన బానిస జనాంగాన్ని తన సొత్తుగా ఎలా ఎన్నిక చేసుకొనగలడు? వారికి ఈ సమాధాన మివ్వబడింది: "యెహోవా మిమ్మును ప్రేమించువాడు గనుకను, తాను మీ తండ్రులకు చేసిన ప్రమాణమును నెరవేర్చువాడు ... మిమ్మును విడిపించెను" (ద్వితీయోపదేశకాండము 7:6-9). దేవుని ఎన్నిక జ్ఞానము దేవుని ప్రజలలో చాలా బలంగా నాటుకు పోయింది. దానినిబట్టి వారు నేటివరకు తమ పూర్వికులలో వారు మాత్రమే దేవుని ప్రజలుగా తమ యొక్క గుర్తింపును

మరియు మతమును అలాగే కొనసాగించారు.

దేవుడు యింకను ఎన్నిక చేయబడిన ప్రజలను కలిగియున్నాడు. వారు ప్రపంచములోనే వేరు వేరు దేశాలలో నివసిస్తున్నారు. వేరువేరు భాషలు మాట్లాడుతూ, వేరు వేరు ఆచారాలు ఆచరిస్తూ ఒక్కటిగా కట్టబడిరి. ఎందుకంటె వారు క్రీస్తు అను మూల రాయిపై కట్టబడిరి. బాప్తిస్మమునందు ప్రజలు నీటిమూలముగాను, ఆత్మమూలముగాను మరల జన్మించుట ద్వారా క్రైస్తవులుగా మారుదురు. మనము ఆయనచే ఏర్పర్చబడిన ప్రజలమవుతాము.

దేవునిచే ఎన్నిక చేయబడిన ప్రజలమనే విషయమును మనము ఎన్నటికిని మరవకుందుముగాక. దీవెనకరమైన ఆ నామానికి ఎన్నటికి అపకీర్తి కలిగించకుందుము గాక. దేవుడు మనలను ఉంచిన ఆ పరిశుద్ధ ఆలయమును ఎల్లప్పుడు ప్రేమించి పోషించుదుము గాక!

**రాజులైన యాజక సమూహము**

2:9లోని "యాజకత్వమునకు" ముందు ఉపయోగించిన విశేషణం 2:5లోని యాజకత్వమునకు ముందున్న విశేషణంతో పోల్చినప్పుడు వ్యత్యాసము కలిగియున్నప్పటికిని, భావం ఒకటే. పూర్వం పేతురు క్రైస్తవుల యాజకత్వమును వివరించడానికి "పరిశుద్ధ" అను పదమును 2:9లో "రాజులైన" అను పదమును ఉపయోగించాడు. ఎన్నిక చేయబడినవారు యాజకులుగా దేవుని పరిషత్సభా మందిరములోనికి ప్రవేశించు ఆధిక్యతను కలిగియున్నారు. మోషే ధర్మశాస్త్రము క్రింద కేవలం అహరోను సంతతి వారు మాత్రమే యాజకులుగా నియమించబడేవారు. వారు పరిశుద్ధ ప్రదేశమునందు నిలుచుని, బలులు అర్పించే గౌరవమును కలిగియున్నారు. యాజకుడిగా సేవచేయడం అనేది ఒక ఉన్నతమైన అవకాశం. అది ఎంతో అపారమైన దీవెనయని పేతురు దృఢపరిచాడు. క్రీస్తునందు ప్రతి క్రైస్తవుడు యాజకుడిగా సేవ చేయుచూ పరిశుద్ధ స్థలములో నిలుచుని దేవునికి అంగీకారమైన ఆత్మీయ బలులను అర్పించు అర్హతను కలిగియున్నాడు.

**పరిశుద్ధ జనము**

సమాజ భవనాలు, స్మారకాలు, ప్రాచీన ప్రపంచంలోని చిన్న ఆసియానుండి లభించిన అవశిష్ట శిలా శాసనములు మొదలగునవన్ని వారికి వారి దేశం పై ఉన్న రాజభక్తి మరియు గౌరవమునకు సాక్షాలుగా నిలిచియున్నాయి. ఎవరైతే తమ భక్తిని పైనున్న యెరూషలేమునందు నిలిపియున్నారో, ఆ క్రైస్తవులకు లోకసంబంధమైన పట్టణము చేదుగా మారాయి అనటంలో ఆశ్చర్యం లేదు. క్రైస్తవులు భూమిపై పరదేశులని, యాత్రికులని అంగీకరించియున్నారు. మనుష్యుల యొక్క ఈ పట్టణాలలో పౌరత్వము అనునది స్వల్ప కాలముండునది. ప్రభుత్వము, పట్టణాలు, మరియు వాటి పౌరులు ఈ ప్రాపంచిక దృశ్యములో వస్తువెళ్తూ ఉంటారు. పేతురు కంటె ముందున్న ఒక రచనలో చరిత్రకారుడైన లెవి యిలా వ్రాసాడు, "మన దుష్ట గుణములను లేదా వాటి స్వస్థతను భరించలేని స్థితికి చేరుకొన్నాము." దేశాలు ఆ స్థితికివచ్చే అవకాశము ఉంది.

ఏ పట్టణముపై అయితే పత్రిక చదువువారు తమ విశ్వాసాన్ని, నమ్మకాన్ని, భక్తిని, నిలిపియున్నారో వారికి పేతురు "క్రీస్తును ఎరుగకముందు మీరు ప్రజలుకారు. ఇప్పుడు మీరు పరిశుద్ధ జనము, దేవుని దయను పొందిన దేవుని ప్రజ" అని చెప్పాడు. పౌలు ఎఫెసీయులకు

వ్రాస్తూ, “కాబట్టి మీరికమీదట పరజనులును, పరదేశులునై యుండక పరిశుద్ధులతో ఏక పట్టణస్థులును దేవుని యింటివారునై యున్నారు” (ఎఫెసీయులకు 2:19). క్రీస్తును ఎరిగినవారు, దేవుని రాజ్యములో పౌరులైన వారికి కలిగియున్న యితర రాజభక్తినంతటిని మార్చివేసెను. అనగా వారి వారి పట్టణాలపై గల రాజభక్తినే మార్చివేసింది. దేవునిచే ఎన్నిక చేయబడుటద్వారా ఆయన గుర్తింపును మరియు ఆయనకు చెందియున్నవారము అనే భావనలు వచ్చినవి, మరియు క్రీస్తు మరణం ద్వారా ఆయన జనాంగానికి చేర్చబడినాము.

## ముగింపు

మనము సర్వలోకానికి వెళ్ళవలసిన వారమైయుండి, తప్పిపోయిన వారికి బోధించుటకు లోకమునకు ఉప్పుగా మరియు పులిపిండిగా ఉండవలసినవారము. విస్తరింపబడుటకును, మరియు లోపరచబడుటకును సమయం కలదు. తిరిగి గుంపుగా చేర్చుటకును, మనమెవరమో వివరించుటకును మరియు మనలను దేవుడు ఉద్దేశించిన వంశములో భాగముగా చూచుకొనుటకును సమయం కలదు. 2:1-10లో, పేతురు తన పత్రిక చదువువారికి తామెవరో అనే విషయాన్ని నిర్దేశించెను. వారు విమోచింపబడిన సమాజానికి చెందియుండుటను గురించి వారు గుర్తించేలా పేతురు చేసాడు.

క్రైస్తవులు తాము ఒంటరివారు కాదని భావించి మరియు దేవుని పరిశుద్ధ ఆలయానికి తాము బలమైన స్తంభాలని గ్రహించునంత వరకు సంఘము సువార్త సందేశమును లోకములోనికి తీసుకొని వెళ్ళలేదు. దేవుని ప్రజల మధ్య సమాజ స్పృహ కలిగి మరియు ఒకరి యెడల ఒకరు బాధ్యులై ఉండాలంటే, తొలి శతాబ్దములోని ఆసియా నాగరికతలలో సువార్త సందేశము తెచ్చిన మార్పులనే నేటి నాగరికతతో పోరాడి, మార్పులను తేవాలి.

క్రిస్టోఫర్ లాస్క్ అనువాడు ప్రాశ్చాత్యయ సంస్కృతిని గూర్చి యిలా గమనించాడు, “క్షణం కాలం జీవించటం అనునది సాధారణంగా ఉండేటువంటి ఆశ - మీకొరకు మీరు జీవించుట, మీ తరమువారికొరకు లేదా వంశముకొరకు కాదు.”[1] ఈయన కాలంలోని స్వయం కేంద్రమైన వెక్తిత్వము అనునది, ఎన్నిక చేయబడినవారైన, పరిశుద్ధ జనముగా వాగ్దానము చేయబడిన ప్రజలచే జయించబడును. ఎప్పుడైతే చెప్పబడిన వివరణ వారి మనస్సులో చెక్కబడి వారి జీవితములలో ప్రత్యక్షమగునో అప్పుడు దేవుని ప్రజలు, “యేసు క్రీస్తుద్వారా దేవునికి అనుకూలములగు, ఆత్మసంబంధమైన బలులనర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా ఉండునట్లు, మీరును సజీవమైన రాళ్లవలెనుండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్ట బడుచున్నారు” (2:5).

---

సూచన

[1]Christopher Lasch, *The Culture of Narcissism* (New York: Warner Books, 1979), 30.